ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 నంద్యాల
జిల్లా వార్తలు
బుధవారం 3 ఏప్రిల్ 2024





రంజాన్ వేళలు
ఇఫ్తార్ : బుధవారం 6:25(సాయంత్రం)
సెహరీ : గురువారం 4:48 (ఉదయం)



కోడ్ ఉల్లంఘనపై నిఘా

- ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే ఎలక్షన్ కమిషన్ చర్యలు
- సామాజిక మాధ్యమాలపై మీడియా మానిటరింగ్ కమిటీ ప్రత్యేక దృష్టి

నంద్యాల రూరల్, ఏప్రిల్ 2 : సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదలైన వెంటనే అమలులోకి వచ్చిన కోడ్ ఉల్లంఘనలపై అధికారుల నిఘా కొనసాగుతున్నది. ఈ ఎన్నికల ప్రవర్తన నియామవళి ఓట్ల లెక్కింపు వరకు అందరూ పాటించాల్సి ఉంటుంది. లేకుంటే ఇబ్బందులు తప్పవు. ఇప్పటికే అధికారులు రాజకీయ పార్టీ నేతల కదలికలను, ప్రచార శైలిని ఓ కంట కనిపెడుతున్నారు. ప్రభుత్వ పథకాల పోస్టర్లు, హోర్డింగ్‌లు తొలగిస్తున్నారు. వి గ్రహాలకు ముగుసులు వేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ శాఖాధికారులు పలుచోట్ల చెక్‌పోస్టులు కూడా ఏర్పాటు చేశారు. విస్తృతంగా వాహనాలను తనిఖీ చేస్తున్నారు. నగదు, బంగారు ఆభరణాలకు సరైన ఆధారాలు, పత్రాలు లేకుంటే స్వాధీనం చేసుకుంటున్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలకు ఉపక్రమిస్తున్నారు. సామాజిక మాధ్యమాల్లో ప్రచారాలపై కూడా నిఘా పెట్టారు.

సామాజిక మాధ్యమాలపై...

ఎన్నికల సందర్భంగా సామాజిక మాధ్యమాల్లో జరిగే ప్రచారంపై మీడియా మానిటరింగ్ కమిటీ దృష్టి సారిస్తుంది. కలెక్టర్, పోలీస్ అధికారులు, సీనియర్ రిపోర్టర్, పౌర సంబంధాల అధికారి, సీనియర్ సిటిజన్ సభ్యులతో మీడియా మానిటరింగ్ కమిటీని ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. రాజకీయ పార్టీలు, నాయకులు అభ్యర్థులు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచార కార్యక్రమాలను ఈ కమిటీ పర్యవేక్షిస్తుంది. అవాంఛనీయ అంశాలను ప్రచారం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటుంది.

వీటికి అనుమతులు తప్పనిసరి

- రాజకీయ పార్టీలు ప్రచార ప్రకటనలు, లౌడ్ స్పీకర్ల వినియోగం కోసం ప్రత్యేకంగా అధికారుల అనుమతి తీసుకోవాలి.
- అభ్యర్థి ప్రచారానికి మూడు వాహనాలను మాత్రమే వినియోగించాలి. వీటికి కూడా ఎన్నికల అధికారి అనుమతి తప్పనిసరి. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపై రాత్రి, పగలు తేడా లేకుండా ఎప్పుడైనా ఫిర్యాదు చేయవచ్చు. ప్రైవేటు స్థలాల్లో ప్రచారానికి యజమానుల అనుమతి తప్పనిసరి. ప్రచార ఖర్చుల వివరాలను ఎప్పటికప్పుడు ఎన్నికల అధికారులకు అందజేయాలి. ర్యాలీలు, ప్రచారం, సభలు, సమావేశాలను నిర్దేశించిన సమయంలో ముగించాలి.



ఎనిమిది అంశాలపై దృష్టి...



ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు సమయంలో ఈ విషయాలపై ప్రత్యేక నిఘా ఉంటుంది. కేంద్రంలో, రాష్ట్రం అధికారంలో ఉన్న పార్టీలు ఎన్నికల ప్రచారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించకూడదు. అధికార పార్టీలు, పథకాలు, ప్రాజెక్టులు, విధానాలను ప్రకటించకూడదు. ప్రభుత్వ ఖర్చులతో పత్రికలు, మీడియా ఇతర మాధ్యమాల్లో ప్రకటనలపై నిషేధం ఉంటుంది. మంత్రులు, నామినేటెడ్ పదవుల్లో ఉన్నవారు అధికారిక కార్యక్రమాల పేరిట ప్రచారం చేయకూడదు. ప్రభుత్వ వాహనాలు వినియోగించరాదు. బహిరంగ సభల నిర్వహణకు మైదానాలు, హెలిప్యాడ్‌ల వినియోగంలో అధికార పార్టీతో పాటు అన్ని పార్టీలకు ఈ నిబంధన వర్తిస్తుంది. ప్రభుత్వాలు ఎలాంటి తాత్కాలిక నియామకాలు చేపట్టకూడదు. ఎన్నికల ప్రచారానికి వేదికలుగా దేవాలయాలు, మండపాలు, చర్చీలు, మసీదులు, మందిరాలు ఉపయోగించకూడదు. ఎన్నికలకు 48 గంటల ముందు ఎలాంటి ప్రచారం చేయకూడదు.

మాయమాటల వలంటీర్..!

- సంక్షేమ పథకాలు ఇప్పిస్తానంటూ మహిళలకు వల..!
- ప్రైవేట్ ఫొటోలు సేకరించి బ్లాక్ మెయిలింగ్
- మహిళా కమిషన్, పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు



బాధిత మహిళ ఫిర్యాదును మీడియాకు తెలియజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, ఏప్రిల్ 2: ప్రతినెలా ప్రభుత్వం నుంచి పారితోషకం తీసుకుంటూ ప్రజాసేవ ముసుగులో వైసీపీకి ఊడిగం చేస్తున్న కొంతమంది వలంటీర్ల అరాచకాలు ఇటీవలి కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. చాలా మంది బాధితులు బయటకు చెప్పుకోలేక ఆవేదన చెందుతున్నారు. మరికొందరు ధైర్యంగా బయటకు వచ్చి తమకు జరిగిన అన్యాయాలపై పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆత్మకూరు మండలంలోని బాపనంతాపురం గ్రామానికి చెందిన ఆరేపల్లి మహేంద్ర అనే వలంటీర్ అకృత్యాలపై ఆత్మకూరు పట్టణంలోని సంత మార్కెట్ ఏరియాకు చెందిన ఓ బాధిత మహిళ గళం విప్పింది. ఏకంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌తోపాటు డీజీపీ, నంద్యాల జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆత్మకూరు డీఎస్పీ, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ఉత్తరాల ద్వారా ఫిర్యాదు చేసింది. కాగా బాధిత మహిళ ఫిర్యాదులో పేర్కొన్న విషయాలను మంగళవారం శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మీడియాకు వెల్లడించారు. వైసీపీ నాయకుల అండతోనే మహేంద్ర లాంటి దుర్మార్గులు రెచ్చిపోతున్నారని ఆరోపించారు. ఇంకా చాలా మంది వలంటీర్ల చేతుల్లో బలైన వారు ఉన్నారని, అలాంటి వారు కూడా త్వరలో బయటకు వస్తారని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ వలంటీర్లపై వస్తున్న ఫిర్యాదులపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు.

మాయమాటలతో మహిళలకు వల..!

శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అనుచరుడైన ఆరేపల్లి మహేంద్ర అనే వలంటీర్ ఎమ్మెల్యే శిల్పా, ఆయన కుమారుడు కార్తీకొరెడ్డితో దిగిన ఫొటోలను చూపించి ఒంటరి మహిళలకు, భర్తలతో గొడవలు పడిన మహిళలు, సంక్షేమ పథకాలకు అనర్హులుగా ఉన్న మహిళలను టార్గెట్ చేసుకునేవాడని బాధితురాలి ద్వారా సమాచారం. సంక్షేమ పథకాలను ఇప్పిస్తానని మాయమాటలు చెప్పి పరిచయం చేసుకుని తర్వాత శారీరంగా వాడుకున్నట్లు ఆమె తెలిపింది. అంతేకాదు.. శారీరకంగా వాడుకున్న మహిళలతో ప్రైవేట్ ఫొటోలు దిగి ఆ తర్వాత వాటితో బాధిత మహిళలను బ్లాక్‌మెయిలింగ్ చేసి డబ్బు, బంగారాన్ని సైతం లాక్కున్నట్లు తెలిసింది. తనకు ఎమ్మెల్యే శిల్పా బాగా తెలుసని, ఏం కావాలన్నా చేపిస్తానని మహిళలను లోబర్చుకునేవాడని, బైక్‌లపై ఎక్కించుకుని నిర్మానుష్య ప్రదేశాలకు తీసుకెళ్లేవాడని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. అన్యాయం జరిగిన బాధిత మహిళలు ఆత్మకూరు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే ఎమ్మెల్యే శిల్పా విడిపించినట్లు ఆరోపణలు చేసింది. ఇంత జరిగినా వలంటరీలో ఏమాత్రం మార్పు రాలేదని, ఇప్పటి వరకు 30 నుంచి 40 మంది మహిళలతో వివాహేతర సంబంధాలు కొనసాగించినట్లు తన ఫిర్యాదులో ఆ మహిళ పేర్కొనడం గమనార్హం. ఇతడి నిర్వాకం వల్ల ఎంతో మంది మహిళలు భర్తలకు దూరమై జిల్లాను సైతం వదిలి వెళ్లినట్లు తెలిసింది. ఇందుకు సంబంధించి పలు వాయిస్ రికార్డులు, ఇతర ఆధారాలు కూడా ఆమె వద్ద ఉన్నట్లు తెలిసింది. మొత్తానికి వలంటీర్ ముసుగులో మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొంది.

భక్తులకు రోజుకు 1.35 కోట్ల లీటర్ల నీటి సరఫరా

వేసవి తీవ్రత కారణంగా శ్రీశైలంలో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

శ్రీశైలం, ఏప్రిల్ 2: శ్రీశైలం మహాక్షేత్రంలో ఈ నెల 6 నుంచి 10వ తేదీ వరకు జరగబోవు ఉగాది మహోత్సవాలకు దేవస్థానం విస్తృత ఏర్పాట్లను చేపట్టింది. ఇందులో భాగంగా భక్తుల రద్దీ దృష్ట్యా వేసవి తీవ్రత కారణంగా మంచినీరు, ఇతర అవసరాల కోసం రోజుకు కోటి 35 లక్షల నీటిని సరఫరా చేయడానికి ఏర్పాట్లను సిద్ధం చేసింది. క్షేత్ర పరిధిలోని పలు ప్రదేశాల్లో సుమారు 450 కుళాయిలు, 40కి పైగా సింటెక్స్ ట్యాంకులు, 11 ఆర్‌సీసీ వాటర్ టట్యాంక్స్ 34 ఆర్‌వో ప్లాంట్ల ద్వారా భక్తులకు మంచినీటిని అందజేస్తోంది. అలాగే శిఖరేశ్వరం, సాక్షిగణపతి, హఠకేశ్వరం, కైలాసద్వారం, పెద్దచెరువు, పాదయాత్ర మార్గం మధ్యలో పలుచోట్లకు వాటర్ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయనున్నారు. పాదయాత్ర భక్తులకు తాగు నీటి సమస్య తలెత్తకుండా కైలాస ద్వారం నుంచి భీమునికొలను వరకు మార్గమధ్యంలో వెయ్యి లీటర్ల సామర్థ్యం గల ఎనిమిది సింటెక్స్‌లను ఏర్పాటు చేసి నీటి సరఫరా చేస్తున్నారు. అదేవిధంగా కైలాస ద్వారం వద్ద ఐదు వేల లీటర్ల సామర్థ్యం గల ఎనిమిది సింటెక్స్ ట్యాంకులు, 20వేల లీటర్ల ఆర్‌సీసీ ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.



క్షేత్రపరిధిలో ఏర్పాటు చేసిన సింటెక్స్ ట్యాంకులు



ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా

ఎమ్మెల్యే కాటసానికి షాక్!

- వైసీపీకి గుడ్‌బై చెప్పిన సోదరుడు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి
- చంద్రబాబు సమక్షంలో టీడీపీలో చేరిక

బనగానపల్లె, ఏప్రిల్ 2: బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కాలం కలిసి రావడం లేదు. వెన్నంటే నడిచిన నేతలందరూ ఒక్కొక్కరుగా ఆయనకు దూరమవుతున్నారు. వైసీపీలో ఇమడలేక టీడీపీలో చేరుతున్నారు. తాజాగా ఎమ్మెల్యే కాటసాని కుటుంబం నుంచే గట్టి షాక్ రావడంతో ఆయన శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి మంగళవారం చంద్రబాబు నాయుడు, బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కాటసాని చంద్రశేఖర్ రెడ్డికి చంద్రబాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ కాటసాని చంద్రశేఖర్‌రెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. బీసీ జనార్దన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. చంద్రశేఖర్‌రెడ్డి చేరికతో బనగానపల్లె నియోజకవర్గంలో టీడీపీకి బలం పెరిగిందన్నారు. 1994లో పాణ్యం నియోజకవర్గం టీడీపీ అసెంబ్లీ అభ్యర్థిగా చంద్రశేఖర్‌రెడ్డి తన సోదరుడు కాంగ్రెస్ అభ్యర్థి కాటసాని రాంభూపాల్‌రెడ్డిపై పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం ఆయన కాంగ్రెస్, వైసీపీలో కొనసాగారు. చంద్రబాబును కలిసిన వారిలో టీడీపీ నాయకులు కాట్రెడ్డి మల్లిఖార్జునరెడ్డి, వంగల పరమేశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.



చంద్రబాబునాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన కాటసాని చంద్రశేఖర్‌రెడ్డి

నేటి నుంచి పింఛన్ల పంపిణీ: కలెక్టర్



నంద్యాల (కల్చరల్), ఏప్రిల్ 2: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం నుంచి 6వ తేదీ వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేస్తారని కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు మంగళవారం తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు, దీర్ఘకాలిక వ్యాధిలో మంచానికే పరిమితమైన వారు, సైనిక సంక్షేమ పింఛన్ పొందుతున్న వృద్ధ మహిళలకు సచివాలయ సిబ్బంది ఇంటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. ఇతర పింఛన్‌దారులు సమీప సచివాలయల్లో ఆధార్ కార్డు లేదా గుర్తింపు కార్డు తీసుకెళ్లి పొందవచ్చని తెలిపారు.

పోస్టల్ బ్యాలెట్ జారీపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పోలింగ్ రోజు అత్యవసర సేవలందించే 33 విభాగాలకు చెందిన వ్యక్తులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డా.కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సెంటనరీ హాలులో పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ అంశాల శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు, జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో పద్మజ, అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు.

కాంగ్రెస్ టార్గెట్ వైసీపీ

- అభ్యరులను ప్రకటించిన కాంగ్రెస్
- జిల్లాలో ఇద్దరికి అవకాశం
- నందికొట్కూరు నుంచి ఆర్థర్
- నంద్యాల నుంచి గోకుల్ కృష్ణారెడ్డి



నంద్యాల, ఏప్రిల్ 2 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా తన అభ్యర్థులను ప్రకటించింది. ఇందులో భాగంగా నంద్యాల జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో అభ్యర్థులను ఖరారు చేసింది. నందికొట్కూరు నుంచి తోగూరు ఆర్థర్‌ను, నంద్యాల నుంచి గోకుల్ కృష్ణారెడ్డికి అవకాశం కల్పించింది. వీరిద్దరు కూడా మొన్నటి వరకు వైసీపీలో ఉండి, ఇటీవలే కాంగ్రెస్‌లో చేరారు. వీరికి టికెట్ కేటాయించడంతో ఈ రెండు నియోజకవర్గాల్లోని వైసీపీ నేతలకు షాక్ తగిలినట్లయింది.

వైసీపీకి దెబ్బ..

రాష్ట్రంలోనే కాకుండా, జిల్లాలో కూడా వైసీపీకి ఎదురు గాలి వీస్తోంది. దీనికి తోడు వైసీపీ బలంగా ఉన్న రెండు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను నిలబెట్టడంతో.. వైసీపీ అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ధారా సుధీర్‌ను నందికొట్కూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించింది మొదలు.. అక్కడ స్థానికేతరుడన్న వ్యతిరేకత వైసీపీ వర్గం నుంచే ఎక్కువగా వినిపించింది. దీంతో సుధీర్‌కు నందికొట్కూరు నియోజకవర్గంలో గెలిచే పరిస్థితి కనిపించడం లేదు. ఇక నంద్యాల విషయానికి వస్తే మొన్నటి వరకు శిల్పా కాస్త గెలిచే అభ్యర్థిగానే కనిపించాడు. కూటమి ఎప్పుడైతే ఏర్పడిందో, అప్పటి నుంచి శిల్పా గెలుపు సమీకరణలు మారుతూ వచ్చాయి. వైసీపీలో బలమైన నేతగా ఎదిగిన గోకుల్ కాంగ్రెస్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. మొత్తంమీద ఈ రెండు నియోజకవర్గాల్లో టీడీపీ ఓటు బ్యాంకు అలాగే ఉన్నా.. వైసీపీ ఓటు మాత్రం కాంగ్రెస్ వైపు మళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాస్తవానికి వైసీపీకి ఉన్నది కాంగ్రెస్ ఓటు బ్యాంకే. రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసిందన్న ఆగ్రహంతో ఉన్న వారంతా వైసీపీ వైపు మళ్లారు. దీంతో వైసీపీకి దెబ్బపడి టీడీపీకి లాభం చేకూరే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



- **పేరు: తోగూరు ఆర్థర్**
- జననం: 10 జూలై 1955, మద్దూరు గ్రామం, పాములపాడు మండలం
- రాజకీయ జీవితం: 2019లో ఎమ్మెల్యేగా ఎన్నిక
- తల్లిదండ్రులు : మార్తమ్మ, సామేలయ్య
- విద్యార్హత: డిగ్రీ
- ఉద్యోగ సేవలు : ఎస్ఐగా బాధ్యతలు. అసెంబ్లీలో భద్రతాధికారిగా విధులు
- కుటుంబం: పాపమ్మ (భార్య), సందీప్ (కొడుకు), డాక్టర్ ప్రియదర్శిని (కోడలు), ఆర్థవ్ (మనవడు), సింధూరి (కూతురు)





- **పేరు: గోపవరం గోకుల్ కృష్ణారెడ్డి**
- జననం : 29 జూన్ 1974, నంద్యాల
- విద్యార్హత: ఇంటర్మీడియట్
- తల్లిదండ్రులు : భక్తవత్సలమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి
- కుటుంబం: స్వాతి(భార్య), రుద్రసింహారెడ్డి (కొడుకు), నిధీ శర్మిష్ఠ (కూతురు)
- రాజకీయ జీవితం: 2022లో నంద్యాల జడ్పీటీసీ సభ్యుడిగా గెలుపు

తెలంగాణ పోలీసులపై ప్రైవేట్ కేసు వేస్తా

- చట్ట ప్రకారమే భూములను కొన్నా..
- నా భార్య, కొడుకును అరెస్టు చేశారు.. బెయిల్ వచ్చింది
- సీపీ శ్రీనివాసరెడ్డి కక్ష గట్టి అరెస్టుకు యత్నిస్తున్నారు
- 41-ఏ నోటీసు లేకుండా పోలీసులు ఎలా వస్తారు
- నేను ఎక్కడికి పారిపోలేదు.. అందుబాటులోనే ఉన్నా
- నంద్యాల టీడీపీ పార్లమెంట్ ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 2: తనపై, తన కంపెనీపై బురదజల్లేందుకు తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ సీపీ శ్రీనివాసరెడ్డి కక్ష గట్టారని నంద్యాల జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాండ్ర శివనందరెడ్డి అన్నారు. తెలంగాణ పోలీసులపై ప్రైవేట్ కేసు వేస్తానని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం కర్నూలు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ పోలీసులు సోమవారం ఉదయం ఆల్లూరులోని తన నివాసానికి వచ్చిన పోలీసులతోనే రెండు గంటల పాటు ఉన్నా.. న్యాయవాదుల సలహా మేరకు వారిని 41-ఏ నోటీసులు అడిగినట్లు మాండ్ర చెప్పారు. దీంతో తనకు సమాధానం చెప్పుకోలేక తెలంగాణ పోలీసులు వెళ్లిపోయారన్నారు. ఈ విషయంపై తెలంగాణ పోలీసులను చూసి పారిపోయానని కొన్ని మీడియా సంస్థలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని.. నేను పార్టీ ప్రచారం కోసం బయటకు వెళ్లానన్నారు. తెలంగాణ పోలీసులు తనను అరెస్టు చేయడానికి వచ్చిన మాట వాస్తవమేనని, అయితే 41-ఏ నోటీసులు అడిగితే వెనుతిరిగారని తెలిపారు. ఆధారాలు లేకుండా ఏఎలా అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. హైదరాబాద్ సీపీ శ్రీనివాసరెడ్డి తనపై కక్ష గట్టి అరెస్టు చేయించాలని పోలీసులను పంపారని తెలిపారు. ఇప్పటికే నా భార్య, కుమారుడిని అరెస్టు చేశారని, కానీ కోర్టులో మాత్రం విచారణ కోసం అదుపులోకి తీసుకున్నామని పోలీసులు చెప్పిన విషయాన్ని మాండ్ర గుర్తు చేశారు. దీంతో తన భార్య, కుమారుడికి కోర్టు వెంటనే బెయిల్ మంజూరు చేసిందన్నారు. గతంలో భూముల విషయంలో రైతులకు సహకరించానని సీపీ శ్రీనివాసరెడ్డి తనపై కక్ష గట్టారని, ఆయన లా అండ్ ఆర్డర్‌ను పక్కన పెట్టి డ్రగ్స్‌ను కట్టడి చేయకుండా సివిల్ పంచాయతీలపై దృష్టి పెట్టారని ఆరోపించారు. 1970లోనే రైతులకు 4 నుంచి 5 ఏకరాల వరకు అసైన్డు భూములు అప్పటి ప్రభుత్వం రాసి ఇచ్చింది. వాటిని 2008లో వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం చట్ట బద్ధం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్ఈజడ్ పేరుతో సేకరించిన భూముల్లో రైతులకు 800 గజాలు ఇచ్చి మిగిలిన భూములను సేకరించేందుకు ఆమోదం తెలిపిందన్నారు. ఆ తర్వాత రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో భూములు రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు తెలిపారు. తనపై తప్పుడు స్టేట్‌మెంట్‌లు తీసుకునేందుకు రైతులను బెదిరింపులకు గురి చేశారని, అయినా వారు తనకు వ్యతిరేకంగా చెప్పలేదన్నారు. ఇదే విషయంలో తెలంగాణ పోలీసులపై ప్రైవేట్ కేసు వేస్తానని మాండ్ర శివానందరెడ్డి హెచ్చరించారు. 'హైదరాబాద్ నగరంలో వెసిల్లా గ్రీన్స్ అనే కంపెనీ ద్వారా ఇప్పటికే 600 విల్లాస్ కట్టాం. ఎక్కడా చిన్న వివాదం కూడా లేదు. అన్నీ పక్కగా ఉంటేనే భూములను తమ కంపెనీ సేకరిస్తుంది..' అని మాండ్ర శివానందరెడ్డి పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాండ్ర శివానందరెడ్డి

రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం

ప్రొఫెసర్ ప్రశాంతి



మాట్లాడుతున్న డాక్టర్ ఎల్ ప్రశాంతి

నంద్యాల టౌన్, ఏప్రిల్ 2 : రైతుల ఆదాయాన్ని మెరుగు పరచడమే లక్ష్యమని శాస్త్రవేత్తల లక్ష్యమని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధనా సంచాలకురాలు డాక్టర్ ఎల్.ప్రశాంతి అన్నారు. మంగళవారం నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఆధ్వర్యంలో ఆర్ఏఆర్ఎస్ సెంటనరీ భవన్‌లో అత్యల్ప వర్షపాత మండలం నాలుగు జిల్లాల పరిశోధన - విస్తరణ సలహా మండలి సమావేశం ముగిసింది. రెండు రోజుల పాటు ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ సరళమ్మ ఆధ్వర్యంలో సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్.ప్రశాంతి మాట్లాడుతూ మారుతున్న వ్యవసాయ పరిస్థితులకు అనుగుణంగా సాగుకు అవసరమైన, అనువైన నూతన వంగడాలను రైతుల చెంతకు చేర్చేందుకు విస్తృత పరిశోధనలు జరుగుతున్నాయని అన్నారు. ఆర్ఏఆర్ఎస్ ఏడీఆర్ డాక్టర్ సరళమ్మ పరిశోధనా స్థానాల్లో గత మూడేళ్లుగా జరుగుతున్న పరిశోధనల్లో మంచి ఫలితాలు ఇచ్చిన వాటిని రైతులకు, విస్తరణ విభాగం అధికారులకు వివరించారు. వివిధ పంటలకు సంబంధించిన ప్రధాన శాస్త్రవేత్తలు, ఏరువాక శాస్త్రవేత్తలు, కృషివిజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు 2023 -2024 ఖరీఫ్, రబీ పంటల పరిశీలనను, వాటిని అధిగమించే పరిశోధనా ఫలితాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో నంద్యాల డీఏవో మోహన్‌రావు, సత్యసాయి జిల్లా డీఏవో సుబ్బారావు, నంద్యాల, కర్నూలు, అంతపురం, సత్యసాయి జిల్లాలకు చెందిన వ్యవసాయ, అనుబంధన శాఖల అధికారులు పాల్గొన్నారు.

కోళ్లు, గొర్రెల పెంపకందారులూ.. జాగ్రత్త

బనగానపల్లె, ఏప్రిల్2: వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో కోళ్లు, గొర్రెలు, పాడి గేదెల పెంపకందార్లు అప్రమత్తంగా ఉండాలని యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్రం పశు శాస్త్రవేత్త డాక్టర్ బాలరాజు సూచించారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత వల్ల కోళ్లలో వ్యాధి నిరోధక శక్తి తగ్గితపోతుందని అన్నారు. దీని వల్ల కొక్కెర తెగులు తగులుతుందని అన్నారు. 5 రోజుల వయసు దాటిన అన్ని కోళ్లకు తప్పనిసరిగా లాసోటా టీకా వేయించాలన్నారు. గొర్రెలు, పొట్టేళ్లను ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు సాయంత్రం 4 గంటలనుంచి 6 గంటల వరకు మాత్రమే మేపడానికి తీసుకుపోవాలన్నారు. వేసవిలో ఉదయం పూట మేపి సాయంత్ర ఇంటి వద్ద మేపితే మంచిదన్నారు. వేడి వల్ల కలిగే ఒత్తిడి తగ్గించడానికి కోళ్లకు, గొర్రెలకు మిటమిన్స్ ఉన్న మందులను తాగించాలన్నారు. పాడి పశువులు, ముఖ్యంగా గేదెలు అధిక ఒత్తిడికి గురైతే పాల దిగుబడి తగ్గుతుందన్నారు. అధిక ఉష్ణోగ్రత వల్ల పశువుల్లో గేదెల్లో శరీర ఉష్ణోగ్రత కారణంగా శ్వాసక్రియ రేటు పడిపోతుందన్నారు. పశువులను చల్లటి ప్రాంతాల్లో ఉంచాలని నాఅ్నరు. షెడ్లలో ఉంచినప్పుడు వాటిపైన కొబ్బరి, తాటి ఆకులు లేదా బోద అమర్చాలని అన్నారు. గేదెలపై నీరు పిచికారి చేస్తూ చల్లబరచాలని అన్నారు.

రేపు ఆర్‌యూలో క్విజ్ పోటీలు

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 2: ఉన్నత విద్యామండలి ప్రతి సంవత్సరం నిర్వహించే క్విజ్ చాంపియన్-2024 రీజనల్ క్వాలిఫైర్స్ రౌండ్‌ను గురువారం రాయలసీమ యూనివర్సిటీలో నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ఎన్. అంకన్న తెలిపారు. క్విజ్ పోటీల్లో రాయలసీమ జిల్లాలతో పాటు నెల్లూరు జిల్లాకు చెందిన 20 కళాశాలల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో ఇప్పటికే జేఎన్‌టీయూ కాకినాడ, విజయవాడ ఆంధ్ర లయోలా కళాశాలల్లో పూర్తయ్యాయని, ఇందులో విజేతలుగా నిలిచిన బృందాలు త్వరలో విజయవాడలో జరిగే సెమీ ఫైనల్ రౌండ్‌కు అర్హత సాధిస్తాయని పేర్కొన్నారు. 4న ఉదయం వర్సిటీ సెనేట్ హాలులో ఉపకులపతి బీ. సుధీర్ ప్రేమ్ కుమార్ పోటీలను ప్రారంభిస్తారని, ప్రొఫెసర్లు, డీన్‌లు, ఆధ్యాపకులు పాల్గొంటారని తెలిపారు. రీజనల్ స్థాయి క్విజ్ పోటీల ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు.

ఎల్ఎల్‌బీ ఫలితాలు విడుదల

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 2: రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో అక్టోబరు, నవంబరు మాసాల్లో నిర్వహించిన ఎల్ఎల్‌బీ సెమిస్టర్ ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం పరీక్షల విభాగం విడుదల చేసిన 2,3,5,7,9 సెమిస్టర్ ఫలితాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. 3వ సంవత్సరం 2వ సెమిస్టర్లో 38కి 6, 3వ సెమిస్టర్లో 54 మందికి 11, 5వ సెమిస్టర్లో 141 మందికి 26, 5 సంవత్సరం రెండో సెమిస్టర్లో 18 మందికి 5, 3వ సెమిస్టర్లో 9 మందికి 2, 7 సెమిస్టర్లో 20 మందికి 10, 9వ సెమిస్టర్లలో ఇద్దరు పరీక్షలకు హాజరు కాగా ఒక్కొక్కరు చొప్పున ఉత్తీర్ణత సాధించారని పరీక్షల విభాగం కంట్రోలర్ డాక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

'నవోదయ' ఫలితాలు విడుదల

ఎమ్మిగనూరు రూరల్, ఏప్రిల్ 2: కర్నూలు జిల్లాలోని బనవాసి జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ప్రవేశ పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదలైనట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 6,120 మంది దరఖాస్తు చేసుకోగా, 4,018 మంది విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 15లోపు విద్యాలయాల్లో చేరాలన్నారు. ఎంపికైన విద్యార్థుల హాల్‌టికెట్ల వివరాలు..

జె 1091503	జె 1092815	కె 1091964
జె 1094342	జె 1092873	కె 1091980
జె 1089610	జె 1093703	కె 1093032
జె 1092691	జె 1093478	కె 1094633
జె 1088970	ఐ 1089741	ఎం 1090209
జె 1088988	ఐ 1093170	ఎం 1090996
జె 1091260	ఐ 1094250	ఎం 1091536
జె 1090574	ఐ 1090039	ఎం 1093047
జె 1091659	ఐ 1090927	ఎం 1094733
జె 1091662	బి 1092566	ఎం 1091511
జె 1091699	ఓ 1090351	ఎఫ్ 1093950
జె 1091988	ఓ 1091444	ఎల్ 1090701
జె 1092700	ఓ 1093803	ఎల్ 1090825
జె 1090261	ఓ 1092626	ఎల్ 1093626
జె 1090270	ఓ 1091304	ఎన్ 1091314
జె 1090320	పి 1090497	ఎన్ 1091014
జె 1090335	పి 1090645	ఎన్ 1091589
జె 1093917	పి 1093774	ఎన్ 1090491
జె 1090443	కె 1089207	ఎన్ 1094387
జె 1089224	కె 1089899	ఎన్ 1089197
జె 1089434	కె 1090476	ఎన్ 1093824
జె 1089821	కె 1093504	ఎన్ 1090417
జె 1090548	కె 1090994	ఎన్ 1091226
జె 1091236	కె 1093024	ఎన్ 1091351
జె 1091703	కె 1094536	ఎన్ 1089751
జె 1091926	కె 1091906	ఎన్ 1090029
జె 1091969	కె 1094865	

హెల్మెట్ ధరించండి: ఎస్పీ



నంద్యాల క్రైం, ఏప్రిల్ 2 : ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యస్థానం చేరాలని ఎస్పీ కె. రఘువీర్‌రెడ్డి సూచించారు. నంద్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నవారిలో ద్విచక్రవాహనదారులే ఎక్కువ అని అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ఆవశ్యకతను తెలియజేశారు. ముఖ్యంగా హైవేలపై ద్విచక్రవాహనాల్లో ప్రయాణించేటపుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలా ధరించకపోతే పోలీసులు గుర్తించి భారీగా జరిమానా విధిస్తారని అన్నారు. అతివేగం అనర్థదాయకమని పేర్కొన్నారు. ఇకపై ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ఎస్పీ సూచించారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

కర్నూలు(హాస్పిటల్), ఏప్రిల్ 2: లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని డీఎంహెచ్‌వో వై. ప్రవీణ్ కుమార్ అన్నారు. నగరంలోని ఇల్లూరు నగర్ అర్బన్ హెల్త్ సెంటరులో ఆశా సమీక్ష సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 18 నుంచి 22 వారాల హైరిస్క్ గర్భిణిలకు టిఫా స్కాన్ తప్పనిసరిగా చేయించాలని ఆదేశించారు. హైరిస్క్ గర్భిణిలను ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇల్లూరునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ నాగసౌమ్య, హెచ్ఈఈవో శ్రీనివాసులు, డిప్యూటీ డెమో చంద్రశేఖర్ రెడ్డి, పీసీపీఎన్‌డీటీ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

నలుగురు కానిస్టేబుళ్ల బదిలీ

కర్నూలు, ఏప్రిల్ 2: గూడూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన నలుగురు కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ ఎస్పీ కృష్ణకాంత్ ఉత్తర్వులు జారీ చేశారు. కానిస్టేబుల్ మధుశేఖర్, సునీత, లోకేశ్, మధుగోపాల్‌లను ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేశారు. వీరంతా సొంత మండలానికి చెందిన వారు కావడం గమనార్హం. ఎన్నికల నిబంధనల మేరకు సొంత నియోజకవర్గంలో విధులు నిర్వహించకూడదు. అందుకోసమే నలుగురిని ఎస్పీ కార్యాలయానికి బదిలీ చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు రిలీవ్ చేసినట్లు ఎస్ఐ హనుమంతయ్య తెలిపారు.

నిందితుల అరెస్టు



అరెస్టు చూపిస్తున్న డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి

గోస్పాడు, ఏప్రిల్ 2 : మండలంలోని జూలేపల్లె గ్రామానికి చెందిన దొరకొండ సుదర్శన్ (35)హత్య కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గోస్పాడు పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ గత నెల 31వ తేదీ ఆదివారం దొరకొండ సుందర్శన్‌ను గోస్పాడు గ్రామానికి చెందిన మిద్దె మద్దిలేటి, మిద్దె వెంకటేశ్వర్లు, పసురుపాడు గ్రామానికి చెందిన కొడతలపల్లె కుమార్, కొడతలపల్లె సువర్ణ నలుగురు కలిసి ఉద్దేశ పూర్వకంగానే దాడి చేసి మిద్దె వెంకటేశ్వర్లు కత్తితో సుదర్శన్‌ను గాయపరిచారని తెలిపారు. దీంతో గాయపడిన సుదర్శన్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించగా కోలుకోలేక ఈనెల 1వ తేదీ సోమవారం మృతి చెందాడు. దాడి చేసిన నలుగురిని పసురుపాడు ఊరి బయట ఉన్న ఆంజనేయస్వామి గుడి వద్ద అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ శివకుమార్‌రెడ్డి, ఎస్ఐ నాగార్జునరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

5,6 తేదీల్లో 'నిజం గెలవాలి'

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 2: నంద్యాల నియోజకవర్గంలో నిజం గెలవాలి కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యటన ఖరారైంది. ఈనెల 4వ తేదీ రాత్రి నంద్యాలకు చేరుకోనున్న భువనేశ్వరి 5, 6వ తేదీలలో జరిగే కార్యక్రమాలలో పాల్గొననున్నారు. నంద్యాలలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును జీర్ణించుకోలేక మృతి చెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. ఇందుకు సంబంధించి టీడీపీ నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

శిరివెళ్ల, ఏప్రిల్ 2: మండలంలోని గోవిందపల్లె గ్రామానికి చెందిన సంతోషమ్మ (22) అనే వివాహిత ఈనెల 1వ తేదీ రాత్రి ఇంటిలోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. ఆమెను నంద్యాల ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలు గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధపడుతుండేదని, దీంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకొని మృతి చెందినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

కర్నూలు, ఏప్రిల్ 2: నగర శివారులో బెంగుళూరు రహదారిలో గుర్తు తెలియని వాహనం ఢీకొని పద్మావతినగర్‌కు చెందిన ఆదినారాయణ అనే వ్యక్తి మృతి చెందాడు. ఆదినారాయణ, ఆయన అల్లుడు గిడ్డయ్య డోన్ రహదారిలో వెళ్తున్నారు. వీరిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆదినారాయణ అక్కడికక్కడే మృతి చెందాడు.. గిడ్డయ్య గాయపడ్డాడు. స్థానికుల సాయంతో పోలీసులు గిడ్డయ్యను ఆసుపత్రికి తరలించారు. ఆదినారాయణ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమ్మితం ఆసుపత్రికి తరలించారు. ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణలో కర్నూలు నాటకానికి ప్రశంసలు



శ్రీకృష్ణ కర్ణార్జునీయం నాటకంలో ఒక సన్నివేశం

కర్నూలు (కల్చరల్), ఏప్రిల్ 2: నగరంలోని టీజీవీ కళా క్షేత్రం కళాకారులు మంగళవారం రాత్రి తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ జిల్లా, మిర్యాలగూడలో ప్రదర్శించిన 'శ్రీకృష్ణ కర్ణార్జునీయం' నాటకం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా, మిర్యాలగూడ కళాభారతి ఆడిటోరియంలో నందిని నాటకోత్సవాలు-2023 నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా జాతీయ స్థాయి పద్య నాటక పోటీల్లో టీజీవీ కళాక్షేత్రం కళాకారులు నాటకాన్ని ప్రదర్శించారు. నాటక దర్శకుడు పత్తి ఓబులయ్య ఫోన్ ద్వారా మాట్లాడుతూ తన దర్శకత్వంలో, ప్రముఖ సినీ, టీవీ, నాటక రచయిత పల్లేటి కులశేఖర్ రాసిన ఈ నాటక ప్రదర్శనకు అపూర్వ స్పందన లభించిందని తెలిపారు.

కౌన్సెలింగ్ పేరుతో దుర్మార్గంగా వ్యవహరిస్తారా?: టీజీ భరత్



సమావేశంలో మాట్లాడుతున్న టీజీ భరత్

కర్నూలు(అర్బన్), ఏప్రిల్ 2: టీడీపీ 8 వార్డుకు కార్పొరేటర్ పరమేష్. సీనియర్ నాయకులు శేషగిరి శెట్టితోపాటు మరొకరిని పోలీసులు కౌన్సెలింగ్ పేరుతో ఎందుకు కొట్టారో చెప్పాలని కర్నూలు టీడీపీ అభ్యర్థి టీజీ భరత్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కౌన్సెలింగ్ పేరుతో పోలీసులు ఫోన్ చేసి పిలిపించుకొని దారుణంగా, దుర్మార్గంగా వ్యవహరించారని మండిపడ్డారు. తమ పార్టీ నేతలపై ఎలాంటి కేసులు, రౌడీషీట్లు లేవని తెలిపారు. టీడీపీ నేతలపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై సరైన సమాధానం చెప్పకపో తే విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లడంతోపాటు హైకోర్టును కూడా ఆశ్రయిస్తామన్నారు. దాడి చేసిన ఎవ్వరిని వదిలే ప్రసక్తే లేదన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోందన్నారు. బుధవారం ఉదయం జిల్లా ఎస్పీని కలవనున్నట్లు తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకుంటే రాష్ట్రంలో ఇదే ఆరాచక పాలన కొనసాగుతుందన్నారు.

టీడీపీ కౌన్సిలర్లకు కౌన్సెలింగ్

రాత్రి వరకు వదలకపోవడంతో ఉద్రిక్తత

కర్నూలు, ఏప్రిల్ 2: కర్నూలు వన్‌టౌన్ పోలీసులు టీడీపీ కౌన్సిలర్లు పరమేశ్‌తో పాటు టీడీపీ సీనియర్ నాయకులు శేషగిరిరావు మరి కొంత మంది టీడీపీ నాయకులను కౌన్సెలింగ్ పేరుతో స్టేషన్‌కు తీసుకెళ్లడం ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి అక్కడి నుంచి జిల్లా పోలీస్ శిక్షణా కేంద్రానికి తరలించి రాత్రి వరకు కౌన్సెలింగ్ ఇచ్చారు. వీరిలో కొంత మంది ముస్లిం నాయకులు ఉండటంతో వారిని పక్కన పెట్టారు. ఇదిలా ఉండగా కొంతమంది టీడీపీ నాయకులపై పోలీసులు చేయిచేసుకున్నట్లు సమాచారం. కేవలం టీడీపీ నాయకులు, కార్యకర్తలనే ట్రబుల్ మాంగర్స్ పేరిట డీటీసీకి తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇవ్వడం చర్చనీయాంశమైంది. అయితే పోలీసులు మాత్రం అటు వైసీపీ, ఇటు టీడీపీ పార్టీలకు చెందిన పలువురు ట్రబల్ మాంగర్స్‌ను డీటీసీకి తీసుకెళ్లి కౌన్సిలింగ్ ఇచ్చామని చెబుతున్నారు. ఎన్నికల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని వెల్లడిస్తున్నారు. రెండు పార్టీల వారిని సమానంగా తీసుకెళ్లామని పోలీసులు చెబుతున్నారు. కేవలం తమ పార్టీకి చెందిన వారినే తీసుకెళ్లారని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పరిస్థితి ఆందోళనకరంగా మారే అవకాశం ఉండటంతో అప్రమత్తమైన పోలీసులు టీడీపీ నాయకులను రాత్రివేళ వదిలేశారు.

ప్రేమ జంట ఆత్మహత్యాయత్నం




చికిత్స పొందుతున్న రాజశేఖర్, శ్రీదేవి

పత్తికొండ, ఏప్రిల్ 2 : వాళ్లిద్దరూ బావా మరదళ్లు. ఒకరినొకరు ఇష్టపడ్డారు. పెళ్లి చేసుకోవాలనుకున్నారు. అయితే పెద్దలు అంగీకరించకలేదు. దీంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. ఈ విషయాన్ని స్నేహితులకు ఫోన్ చేసి తెలిపారు. వారు వచ్చి అచేతనస్థితిలో ఉన్న వారిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పత్తికొండ మండల పరిధిలోని పులికొండ గ్రామ పరిసరాల్లో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన సోమరాజుకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక కొడుకు సంతానం. ఆడపిల్లలకు పెళ్లిళ్లయ్యాయి. కొడుకు రాజశేఖర్ వ్యవసాయంలో తండ్రికి సాయంగా ఉన్నాడు. అదే గ్రామానికి చెందిన నాగరాజుకు నలుగురు కుమారులు, నలుగురు కూతుళ్ల సంతానం. నాలుగో కూతురు శ్రీదేవి, రాజశేఖర్ ప్రేమించుకున్నారు. వరుసకు వీళ్ల బావా మరదళ్లు. అయినా పెద్దలు పెళ్లికి వీరి పెళ్లికి ఒప్పుకోలేదు. దీంతో వారు సోమవారం రాత్రి ఇంటి నుండి వెళ్లిపోయారు. వీరి కోసం రెండు కుటుంబాలవారు, గ్రామస్థులు వివిధ ప్రాంతాలలో వెదికారు. అయితే వీరు రాజశేఖర్ పొలం పక్కనే ఉన్న కొండలో రాత్రి ఉండి ఉదయాన్నే వెంట తీసికెళ్లిన పురుగుల మందు తాగారు. తాము ఒకరిని విడిచి ఒకరం ఉండలేమని, పెద్దలు తమపెళ్లికి ఒప్పుకోకపోవడంతోపాటు వేరేపెళ్లిళ్ల చేయాలని చూస్తున్నారని, అందుకని ఆత్మహత్య చేసుకుంటున్నామని మిత్రులకు ఫోన్ చేసి చెప్పారు. దీంతో వారు ఆచూకీ తెలుసుకొని కుటుంబసభ్యులతో కలసి కొండ వద్దకు వెళ్లి, అక్కడ ఆచేతనంగా ఉన్న రాజశేఖర్, శ్రీదేవిలను పత్తికొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సలు అందించి, మెరుగైన చికిత్స కోసం వారిని కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఎమ్మిగనూరులో పట్టపగలు చోరీ

ఉపాధ్యాయురాలి ఇంట్లో బంగారు, నగదు దొంగతనం



చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు, క్లూస్ టీం

ఎమ్మిగనూరు, ఏప్రిల్ 2: ఎమ్మిగనూరు పట్టణంలోని రాఘవేంద్ర కాలనీ లేబర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఉపాధ్యాయురాలి ఇంట్లో మంగళవారం పట్టపగలే దొంగలు పడి భారీగా బంగారు, నగదు దోచుకెళ్లారు. మాధవరెడ్డి, సరిత రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్నారు. మాధవరెడ్డి భార్య సరిత గుడికల్లులోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. సరిత ఉదయమే పాఠశాలకు వెళ్లగా మాధవరెడ్డి పని నిమిత్తం బయటకు వెళ్లారు. ఇంట్లో ఎవరూలేని సమయంలో దొంగలు ఇంటి తలుపులకు ఉన్న స్క్రూలను తొలగించి లోపలికి ప్రవేశించారు. బీరువాలో ఉన్న 20 తులాల బంగారం, రూ.2లక్షల నగదును అపహరించుకెళ్లారు. ఇంటికి వచ్చిన మాధవరెడ్డి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న సీఐ మధుసుదన్‌రావు, పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించి కేసు నమోదు చేసుకున్నారు. క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను పిలిపించి విచారణ చేపట్టారు.

మంటల్లో చిక్కుకొని వ్యాపారి మృతి

పాములపాడు, ఏప్రిల్ 2 : పాములపాడులో మంటల్లో చిక్కుకొని విత్తనాల వ్యాపారి షేక్ ఫరూక్‌బాషా(50) మృతి చెందాడు. ఫారుఖ్‌బాషా ఫారుక్‌ట్రేడర్స్ పేరుతో ధాన్యం కొనుగోలు, అమ్మకాలు వ్యాపారం చేస్తుంటాడు. సోమవారం రాత్రి పొద్దు పోయాక షాపులో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగాయి. దీంతో మంటల్లో చిక్కుకొని కాలిపోయి చనిపోయాడు. మృతుని కుమారుడు అక్బర్‌బాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలలో పంచనామా నిర్వహించి కుటుబ సభ్యులకు అప్పజెప్పినట్లు ఎస్ఐ తెలిపారు.

రెండు ప్యాసింజర్ రైళ్లు రద్దు

మద్దికెర, ఏప్రిల్ 2 : మద్దికెర నుంచి డోన్-కర్నూలు మీదుగా కాచిగూడ వెళ్లే ప్యాసింజర్ రైళ్లు 07671, కాచిగూడ నుంచి కర్నూలు, మద్దికెర మీదుగా గుంతకల్లుకు చేరుకునే 07670 ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసినట్లు స్టేషన్ మాస్టర్ పరమేశ్వరరెడ్డి తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్, గద్వాల ప్రాంతాల్లో రైల్వే పనులు జరుగుతుండటంతో నెల రోజుల పాటు రద్దు చేసినట్లు తెలిపారు. ప్రయాణీకులు గమనించాలని కోరారు.

ప్రజాగ్రహంలో వైసీపీ గల్లంతు

● పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరు చరిత



గని గ్రామంలో సూపర్-6 పథకాలను ప్రజలకు వివరిస్తున్న గౌరు చరిత

గడివేముల, ఏప్రిల్ 2: వైసీపీ ప్రభుత్వ విధ్వంస విధానాలపై పెల్లుబుకుతున్న ప్రజాగ్రహంలో ఆ పార్టీ గల్లంతవుతుందని పాణ్యం నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గౌరు చరితమ్మ అన్నారు. మండలంలోని గని గ్రామంలో మంగళవారం ఆమె చేపట్టిన బాబు ష్యూరిటీ-భవిష్యత్తు కార్యక్రమానికి జనం నీరాజనం పలికారు. గౌరు చరితమ్మకు టీడీపీ నాయకులు మురళీమోహన్ రెడ్డి, హర్షవర్దన్‌లు గజమాలతో స్వాగతం పలికారు. గౌరు చరితమ్మ ఇంటింటికి వెళ్లి సూపర్-6 పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారని అన్నారు. ప్రజలపై ఎడాపెడా పన్నుల భారం మోపారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని అన్నారు. వైసీపీ పాలనలో భూకబ్జాలు ఎక్కువయ్యాయని అన్నారు. అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని అన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని అన్నారు. మహిళలు ఆర్థిక పురోగతి సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ సీతారామిరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ఎస్‌పి రఫిక్, పంట రామచంద్రారెడ్డి, కృష్ణయాదవ్, ఈశ్వర్‌రెడ్డి, శ్రీనివాస యాదవ్, నారాయణరెడ్డి, రాజునాయక్, రంగస్వామినాయక్, మధునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



ప్రజలతో మాట్లాడుతున్న కేంద్ర సాయుధ బలగాల అధికారి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 2: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు నంద్యాల పట్టణంలో కవాతు నిర్వహించాయి. మూడో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని విజయనగర్ కాలనీ, నూనెపల్లె, నంద్యాల తాలుకా పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలూరు గ్రామంలో కేంద్ర సాయుధ బలగాలు కవాతు నిర్వహించాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా జిల్లా పోలీస్ యంత్రాంగం సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల్లోని సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ వాహనాల్లో డబ్బు, మద్యం, గంజాయి, బంగారం, వెండి, ఇతర నిషేధిత వస్తువులు అక్రమంగా రవాణా కాకుండా చూడాలని ఆదేశించారు.

జనాలు వైసీపీని నమ్మే పరిస్థితుల్లో లేరు



టీడీపీలో చేరిన పసురుపాడు వైసీపీ నాయకులు

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 2 : ప్రజలు వైసీపీని నమ్మే పరిస్థితుల్లో లేరని టీడీపీ మాజీ మంత్రి, నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు. మంగళవారం గోస్పాడు మండలం పసురుపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు మహేశ్వరరెడ్డి, బాలజోజితోపాటు 50 మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. నంద్యాలలోని టీడీపీ కార్యాలయంలో ఎన్‌ఎండీ ఫరూక్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవాది తాతిరెడ్డి తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన జూపల్లె కుటుంబం

గోస్పాడు, ఏప్రిల్ 2: వైసీపీలో అత్యంత కీలకంగా ఉన్న గోస్పాడు మండలం సాంబవరం గ్రామానికి చెందిన జూపల్లె రామగోపాల్‌రెడ్డి, జూపల్లె రాంభూపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు వైసీపీకి ఝలక్ ఇచ్చారు. మంగళవారం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. నంద్యాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి ఎన్‌ఎండీ ఫరూక్ వారికి కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారిలో సాంబవరం మాజీ సర్పంచ్ జూపల్లె రామగోపాల్‌రెడ్డి, జూపల్లె రాంభూపాల్‌రెడ్డితోపాటు శ్రీనివాసులు, మాబుసుభాన్, జర్మియా, పబ్బతి వెంకటస్వామి, బీసీ సంఘం నాయకుడు నూర్ బాషా సంఘం నాయకులతోపాటు, ఎస్సీ సంఘాల 80 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు తాతిరెడ్డి తులసిరెడ్డి, ఏవీఆర్ ప్రసాద్, గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కొట్టాల శివనాగిరెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

● డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు



ఆరోగ్య వివరాలు సేకరిస్తున్న డీఎంహెచ్‌వో

బండిఆత్మకూరు, ఏప్రిల్ 2: వేసవిలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని డీఎండీహెచ్‌వో డాక్టర్ వెంకట రమణ గ్రామస్థులకు సూచించారు. మంగళవారం వెంగళరెడ్డిపేటలో నారాయణాపురం గిరిజన ఆసుపత్రి డాక్టర్ కిరణ్‌కుమార్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 70 మందికి జ్వరం, డెంగీ, రక్తపరీక్షలు చేసి వైద్య చికిత్స అందించారు. ఇందులో నలుగురికి జ్వరం ఉన్నట్లు, మరి కొంత మందికి వడదెబ్బ సోకినటు గుర్తించి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో పూర్తిగా స్వరాలు అదుపు అయ్యే వరకు క్యాంప్ నిర్వహించాలని డీఎంహెచ్‌వో సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్ నాగమణి, కార్యదర్శి రామగోపాల్‌రెడ్డి పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కామేశ్వరరావు, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావునాయక్, దినేష్‌బాబు, మోహన్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వడగాల్పులపై జాగ్రత్త వహించండి

● పట్టణ ప్రజలకు కమిషనర్ సూచన

నందికొట్కూరు, ఏప్రిల్ 2: వడగాల్పులు వీస్తున్నాయని, అత్యవసరమైతేనే బయటికి రావాలని నందికొట్కూరు ప్రజలకు మున్సిపల్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వడదెబ్బ తగిలిన వారిలో తీవ్రమైన తలనొప్పి, నాడి వేగంగా కొట్టుకోవడం నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటిని కోల్పోవడం పాక్షిక లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి చేరు కోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపా రు. వడదెబ్బ తగిలిన వారిని వెంటనే నీడగల ప్రదేశానికి చేర్చాలన్నారు. శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలని, ఉప్పు కలిపిన నీరు, కొబ్బరి నీళ్లు, గ్లూకోస్ మరియు ఇతర లవణాలు కల్పిన నీటిని తాగించాలని సూచించారు. ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయట తిరగడం, ఆటలాడుకోవ డం, చేయరాదన్నారు. తప్పని పరిస్థితిలో బయటకు వెళ్లే వారు గొడుగు, టోపీ, తలపాగా, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలని సూచించారు.

శాంతియుతంగా పండుగను జరుపుకోండి

● ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

నందికొట్కూరు ఏప్రిల్ 2: శాంతియుతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆత్మకూరు డీఎస్పీ శ్రీనివాసరావు ముస్లిం మతపెద్దలకు సూచించారు. మంగళవారం సాయంత్రం ముస్లిం మత పెద్దలతో పీస్ కమి టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలలో జరిగే బడే రాత్, రంజాన్ పండుగను శాంతియుత వాతా వరణంలో నిర్వహించుకోవాలన్నారు. సమావేశంలో పట్టణ సీఐ ప్రకాష్ కుమార్, నందికొట్కూరు రూరల్ సీఐ విజయభాస్కర్ పాల్గొన్నారు.

చాపిరేవుల చెక్ పోస్ట్ తనిఖీ



వాహనాలను తనిఖీ చేస్తున్న నంద్యాల తాలుకా అర్బన్ సీఐ దస్తగిరిబాబు

నంద్యాల క్రైం, ఏప్రిల్ 2: ఎస్పీ రఘువీర్‌రెడ్డి ఆదేశాలతో డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి సూచన మేరకు మంగళవారం కేంద్ర సాయుధ బలగాలతో కలిసి నంద్యాల తాలుకా అర్బన్ సీఐ దస్తగిరిబాబు చాపిరేవుల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక సిబ్బందితో కలిసి ఆ మార్గం గుండా వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం సీఐ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ వాహనాల్లో డబ్బు, మద్యం, బంగారం, వెండి, ఇతర నిషేధిత వస్తువులు అక్రమంగా రవాణా కాకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో తాలుకా ఏఎస్సై బ్రహ్మం, హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కలప స్వాధీనం

మహానంది, ఏప్రిల్ 2: నల్లమల అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా తరలిస్తున్న కలపను స్వాధీనం చేసుకొన్నట్లు చలమ రేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య మంగళవారం తెలిపారు. నంద్యాల-గిద్దలూరు రహదారిలో ఒక బొలేరో వాహనంలో అక్రమంగా కలప రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు సిబ్బంది సహాయంతో మహానంది మండలం గోపవరం నుంచి వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. కలపను గాజులపల్లి ఆర్ఎస్ కలప డిపోకు తరలించి నట్లు తెలిపారు. కార్యక్రమంలో మొబైల్ స్క్వాడ్ డీఆర్వో నాగేంద్ర నాయక్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎల్లమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

వెలుగోడు, ఏప్రిల్ 2: వెలుగోడు పట్టణంలో కఠో ఉపవాస దీక్షలు పాటిస్తున్న ముస్లింలకు మంగళవారం ఎంకె మటన్ షాప్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, తులసి రాంలు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ప్రత్యేకంగా వంటకాలు చేయించి అన్ని మసీదులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ తులసి రాంలు మాట్లాడుతూ తమ సంపాదనలో ప్రతి సంవత్సరం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇస్తున్నామన్నారు.

వామపక్ష పార్టీలకు మద్దతు ఇవ్వండి

బండిఆత్మకూరు, ఏప్రిల్ 2: త్వరలో జరగనున్న లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో వామపక్షపార్టీలు బలపరిచే అభ్యర్థులకు మద్దతివ్వాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్‌కుమార్ కోరారు. మంగళవారం బండిఆత్మకూరులో సీపీఎం మండల కమిటీ సమావేశం డేవిడ్ అధ్యక్షతన నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి బీజేపీకి తొత్తులుగా మారిన వైసీపీ, టీడీపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ప్రత్యేక హోదా, రైల్వేజోన్, పోలవరం, పరిశ్రమలు వైసీపీ మట్టి కరిపించిందని ప్రజలు ఓడించాలని కోరారు. సమావేశంలో రత్నమయ్య, రామచంద్రుడు, సుబ్బరాయుడు, రాజు పాల్గొన్నారు.



బండి ఆత్మకూరులో మాట్లాడుతున్న రమేష్‌కుమార్

'టీడీపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు'



మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 2: రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని మాజీ ఎమ్మెల్యేలు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తులసీ వనం నుంచి భారీ బైక్ ర్యాలీతో టీడీపీ ఎంపీ కార్యాలయం వరకు వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డితో సమావేశమై చర్చించారు.

అమ్మవారికి కొబ్బరికాయల సమర్పణ



అమ్మవారికి సమర్పించేందుకు రాశిగా పోసిన కొబ్బరికాయలు

శ్రీశైలం, ఏప్రిల్ 2: శ్రీశైల మహాక్షేత్రంలో చైత్ర మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే మంగళవారం లేదా శుక్రవారం రోజున భ్రమరాంబ అమ్మవారికి కుంభోత్సవం జరిపించడం సంప్రదాయం. ఇందులో భాగంగా ఈ సంవత్సరం ఏప్రిల్ 26న కుంభోత్సవం నిర్వహించనున్నారు. అమ్మవారికి సాత్వికబలి నిర్వహించేందుకు కుంభోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో కుంభోత్సవం రోజున స్త్రీ వేషంలో ఉన్న పురుషుడు అమ్మవారికి కుంభ హారతి సమర్పించడం ప్రధాన ఘట్టం. ఈ కుంభోత్సవాన్ని పురస్కరించుకొని మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగిసిన వెంటనే వచ్చే ప్రతి మంగళవారం, శుక్రవారం రోజుల్లో అమ్మవారికి కొబ్బరి కాయలను సమర్పిస్తారు. ఇందులో భాగంగా మంగళవారం అమ్మవారి ఆలయ ప్రదక్షిణ మండపంలో కొబ్బరికాయలను రాశిగా పోసి పసుపు, కుంకుమలతో పూజాధికాలు నిర్వహించి అనంతరం అమ్మవారికి సమర్పించారు.

సుబ్రహ్మణ్య స్వామికి విశేష పూజలు

శ్రీశైలం, ఏప్రిల్ 2: శ్రీశైలం మహా క్షేత్రంలో మంగళవారం లోకకళ్యాణార్థం ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య (కుమారస్వామి) స్వామికి, నందీశ్వర స్వామికి, బయలు వీరభద్రస్వామికి విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని అర్చకులు సంకల్పం పఠించారు, అనంతరం పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిస్వామికి పూజలు చేశారు. పంచామృతాలతో అభిషేకించి మంగళహారతులు సమర్పించారు.

నేడు పాణ్యంలో శబరి పరిచయ వేదిక

పాణ్యం, ఏప్రిల్ 2: నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి పరిచయ కార్యక్రమం బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఉంటుందని మండల అధ్యక్షుడు గణపం జయరామిరెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శబరి పరిచయ కార్యక్రమంతోపాటు గ్రామాలలోని ప్రధాన సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రంగరమేష్, జిల్లా టీడీపి కార్యదర్శి రమణమూర్తి, లీగల్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి రాంమోహన్ నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ మాజీ కార్యదర్శి మహబూబ్‌బాష, మనోహర్‌రెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

హోమాలు ప్రారంభం

ఆత్మకూరు, ఏప్రిల్ 2: ఆత్మకూరు పట్టణంలోని శ్రీగోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ ద్విపుష్కర(24) వార్షికోత్సవాలను పురస్కరించుకుని రెండో రోజైన మంగళవారం వేదపండితుల ఆధ్వర్యంలో హోమాలను ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతం, గరుడ ఇష్టి ఆరాధన, గోష్టి, ద్వార తోరణ పూజ, అగ్ని ప్రతిష్ఠా, మహాకుంభ స్థాపన, శాంతిపాఠంతో పాటు హోమాలు, నివేదికన, ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సంతానార్థులకు గరుడ ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అంతేకాకుండా నిత్యబలి ప్రదానం, శాత్తుముర్రై, తీర్థ ప్రసాద గోష్టి క్రతువులను చేపట్టారు. అదేవిధంగా సాయంత్రం 6గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు సాయమారాధన, పారాయణ, హోమాలు, భేరీపూజా, దేవతాహ్వానం, నిత్యపూర్ణాహుతి, వాహనోత్సవం, శాత్తుమొర్రై, తీర్థ ప్రసాద గోష్టి క్రతువులను సంప్రదాయబద్ధంగా జరిపారు. ఆయా పూజల్లో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ చైర్మన్ వంగాల శివరామిరెడ్డి తదితరులు ఉన్నారు.



హోమం నిర్వహిస్తున్న భక్తులు

జగజ్జీవన్‌రామ్, అంబేడ్కర్ జయంతిని జయప్రదం చేయాలి

నంద్యాల క్రైం, ఏప్రిల్ 2: దళిత జాతి అభివృద్ధికి పాటుపడిన డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ల జయంత్యుత్సవాలను జయప్రదం చేయాలని గౌరవాధ్యక్షుడు జి.శ్రీనివాసులు అన్నారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గార్డెన్ కేఫ్ కాంప్లెక్స్‌లోని సీనియర్ అడ్వకేట్ వెంకటేశ్వరుడు కార్యాలయంలో మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. జనరల్ సెక్రటరీ కె.పుల్లన్న అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గౌరవాధ్యక్షుడు జి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఎస్ జీవన్‌రాజు, సహాయ కార్యదర్శి వనం శ్రీనివాసులు, కోశాధికారి సుబ్బలక్ష్మి మాట్లాడారు. దళిత జాతి అభ్యున్నతికి అహరహం శ్రమించిన డా. బాబూ జగజ్జీవన్‌రామ్, డా. బీఆర్ అంబేడ్కర్‌ల జయంత్యుత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. వారి అడుగుజాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనకు పాటుపడతామని తెలిపారు. మాదిగ అడ్వకేట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 5న డా.బాబూ జగజ్జీవన్‌రా మ్ జయంతి, 14న డా.బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



సమావేశంలో మాట్లాడుతున్న కె. పుల్లన్న

పింఛన్లతో రాజకీయం సిగ్గుచేటు

శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి



ఎంపీడీవోకు వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా

ఆత్మకూరు, ఏప్రిల్ 2: సామాజిక పింఛన్లతో వైసీపీ నాయకులు రాజకీయం చేయడం సిగ్గుచేటని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి మండిపడ్డారు. మంగళవారం వృద్ధులకు సకాలంలో పింఛన్లను అందించాలని కోరుతూ ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వలంటరీల వ్యవస్థతో ఎన్నికల్లో లబ్ధి పొందాలని వైసీపీ చేసిన కుట్రలను ఎన్నికల కమిషన్ భగ్నం చేసిందని అన్నారు. సామాజిక పింఛన్లను వలంటరీలకు బదులు ప్రత్యామ్నాయ విధానాలతో పంపిణీ చేయాలని ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్లు తెలిపారు. అయితే పింఛన్ల పంపిణీ జరగకుండా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు ఇబ్బందులు చేశారని వైసీపీ దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటని విమర్శించారు. అసలు ప్రభుత్వ ఖజానాలోని పింఛన్ సొమ్మును కాంట్రాక్టర్ల బిల్లులకు చెల్లించడం వల్లే పింఛన్ సొమ్ము అధికారుల ఖాతాలో జమ కాలేదని ఆరోపించారు. అందుకే పింఛన్ల పంపిణీ ప్రక్రియ ఆలస్యమైందని వివరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివప్రసాద్‌రెడ్డి, కలిముల్లా, మల్లికార్జునరెడ్డి, రాజారెడ్డి, అబ్దుల్లాపురం బాషా, ఇబ్రహీం కలీలుల్లా, రామ్మూర్తి, సుబ్బయ్య, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, అరుణ్ తదితరులు ఉన్నారు.

ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలి

జేసీని కోరిన బైరెడ్డి శబరి



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న బైరెడ్డి శబరి

నంద్యాల (నూనెపల్లె), ఏప్రిల్ 2: ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డిని కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగుల పింఛన్లను ఇంటి వద్దకే వెళ్లి ప్రభుత్వ ఉద్యోగులు పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని జేసీని కోరారు.

పింఛన్ల పంపిణీపై విష ప్రచారం

జూపాడుబంగ్లా ఏప్రిల్ 2: పింఛన్ల పంపిణీపై జగన్ ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందని టీడీపీ నాయకుడు కడెం వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఇంటి వద్దకే పింఛన్ అందేలా చూడాలని సిబ్బందికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, రవికుమార్ యాదవ్, మద్దూరు సదాకర్, వీరారెడ్డి, హుసేనయ్య, సంపత్‌కుమార్, నరసింహ పాల్గొన్నారు.

ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేయాలి



ఎంపీడీకు వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

మహానంది, ఏప్రిల్ 2: గతంలో మాదిరి ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయాలని టీడీపీ శ్రీశైలం నియోజిక వర్గం సమన్వయకర్త రామలింగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎం.తిమ్మాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు మధు, మహానంది దేవస్థానం మాజీ చైర్మన్ పాణ్యం ప్రసాదరావు, నంద్యాల పార్లమెంట్ టీడీపీ యువత కార్యదర్శి క్రాంతికుమార్ యాదవ్, నరాల మౌళీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

సత్వరమే పంపిణీకి చర్యలు తీసుకోవాలి

నంద్యాల రూరల్, ఏప్రిల్ 2: ప్రభుత్వం వెంటనే పింఛన్లు ఇవ్వాలని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎంపీడీవోను కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఖజానా ఖాళీ అవడంతో పింఛన్లు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేయడం తగదని అన్నారు. వెంటనే పింఛన్లు పంపిణీ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 8వ తేదీలోపు పింఛన్లు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. కార్య క్రమంలో తెదెపా నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ మార్గం చూడాలి

శ్రీశైలం, ఏప్రిల్ 2: మండలంలో వృద్ధులు, వికలాంగులు, ఇతర పెన్షన్ లబ్ధిదారులకు వలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ మార్గంలో పింఛన్లు పంపిణీ చేయాలని మంగళవారం శ్రీశైలం మండల టీడీపీ ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి అన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిపి స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయించాలి

కొత్తపల్లి, ఏప్రిల్ 2: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేయించాలంటూ కొత్తపల్లి మండల టీడీపీ కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి లింగస్వామిగౌడు, బీసీ నాయకులు నాగేశ్వరరావు యాదవ్‌లు మంగళవారం ఎంపీడీవో జవహర్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మల్లికార్జున, ప్రదీప్‌లు ఉన్నారు.

ఇంటింటా పింఛన్ అందించాలి

బండిఆత్మకూరు, ఏప్రిల్ 2: సామాజిక భద్రతా పింఛన్ దారులందరికీ ఇంటింటా పింఛన్ అందజేయాలని మండల టీడీపీ నాయకులు కోరారు. మంగళవారం టీడీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు ఎంపీడీవో విజయరావుకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర ఎన్నికల సంఘం వలంటీర్ల ద్వారా పింఛన్ అందజేయవద్దని ఆదేశిస్తే టీడీపీపై వైసీపీ బురద జల్లుతోందని అన్నారు.

సుదర్శన్ మృతి బాధాకరం

గోస్పాడు, ఏప్రిల్ 2 : మండలంలోని జూలేపల్లెకు చెందిన దొరకొండ సుదర్శన్ (35) మృతి చెందడం బాధాకరమని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్‌ఎండీ ఫిరోజ్ అన్నారు. మంగళవారం జూలేపల్లెకు వెళ్లి సుదర్శన్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మండల టీడీపీ అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, ఓబుల్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి ఉన్నారు.

వెలుగోడులో జయహో బీసీ

వెలుగోడు, ఏప్రిల్ 2: వెలుగోడు పట్టణంలోని టీడీపీ కార్యాలయ ఆవరణలో మంగళవారం జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ నాయకులు అన్నారపు శేషిరెడ్డి, అబ్దుల్ కలాం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భూపాల్ చౌదరి, అమిర్ అలీఖాన్, వెంకటరమణ, వీరభద్రుడు, యతీష్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ విజయానికి పాటు పడదాం

వెలుగోడు, ఏప్రిల్ 2: టీడీపీ విజయానికి పాటు పడదామని బీజేపీ నాయకులు అన్నారు. మంగళవారం వెలుగోడు మండల బీజేపీ నాయకులు, శ్రీశైల నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని ఆయన నివాసమైన వేల్పనూరులో కలిశారు. బీజేపీ టీడీపీ జనసేన పొత్తులో భాగంగా శ్రీశైల నియోజక వర్గ సీటు టీడీపీకి దక్కడంతో వారు బుడ్డాను కలిశారు. పార్టి ఆదేశాల మేరకు టీడీపీ అభ్యర్థి బుడ్డా విజయానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రాజశేఖరరెడ్డి, ప్రతాప్ ఆచారి, నూలు నాగేశ్వరరావు, మధు గౌడ్, లబ్బి మధు, సుబ్బయ్యఉపేంద్ర పాల్గొన్నారు.

డోన్

డోన్, ఆళ్లగడ్డ, బనగానపల్లె

ఘనంగా సర్దార్ పాపన్న వర్ధంతి

బనగానపలె, ఏప్రిల్ 2: పట్టణంలోని కొత్తబస్టాండ్ సమీపంలోని సర్దార్ సర్వాయి పాపన్న 314వర్ధంతి వేడుకలు మంగళవారం గౌడ సంఘం నాయకులు ఘనంగా జరుపుకున్నారు. బనగానపల్లె గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సర్దార్ పపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, దేవుడు, వాయునందన్‌గౌడ్, తిరుపాల్‌గౌడ్, దొంతావెంకటేశ్వర్లు, విజయగౌడ్, జనార్దన్‌గౌడ్, విజ్జి, సుబ్బరాయుడు గౌడ్, ఎల్లాగౌడ్, సంజీవగౌడ్, బీమలింగం గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి

బనగానపల్లె, ఏప్రిల్ 2: వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలని టంగుటూరు వైద్యశాల డాక్టర్ శివశంకరుడు కోరారు. టంగుటూరు ఆరోగ్య కేంద్రంలో ఆశాడే మీటింగ్ నిర్వహించారు. డాక్టర్ శివశంకరుడు మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బ తగల కుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కువగా బయటకు వెళ్తున్నప్పుడు టోపీగాని, టవల్ గాని, గొడుగు కాని వంటివి తీసుకు వెళ్లాలని సూచించారు. ఎక్కువ నీడ ప్రదేశాలు ఉండి వడదెబ్బ తగల కుండా చూసుకోవాలని సూచించారు. అశాలు గ్రామీణ ప్రాంతాల్లో గర్భవతులు, బాలింతలకు, చిన్నపిల్లలు, వృద్ధులు ఏవైనా అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్పందించి మెరుగైన సేవలందించాన్నారు. కార్యక్రమంలో సోహెల్‌బాబు, వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్ అయ్యమ్మ, ఎఎన్‌ఎంలు, ఎల్ఎల్‌హెచ్ పీఎస్‌లు, ఆశావర్కులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలి


ఈవోఆర్‌డీకి వినతి పత్రం ఇస్తున్న టీడీపీ నాయకులు

డోన్(రూరల్), ఏప్రిల్ 2: వృద్ధులు, వితంతువుల పింఛన్ల పంపిణీకి వలంటీర్లకు బదులుగా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, టీడీపీ మండల అధ్యక్షులు శ్రీనివాసులు యాదవ్, బీజేపీ జిల్లా కార్యదర్శి వడ్డే మహారాజ్‌లు డిమాండ్ చేశారు. డోన్ ఈవోఆర్‌డీ జయరాముడును కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వృద్ధులు, వితంతువులు ఇబ్బంది పడకుండా ఇంటి వద్దనే పింఛన్ అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు చిట్యాల మద్దయ్యగౌడు, చంద్రపల్లి వెంకటరమణాచారి, రామిరెడ్డి, తాడూరు జయరాముడు, పవన్ కుమార్ రెడ్డి, చనుగొండ్ల బాలయోగి, చెన్నయ్య, డి.పెద్దయ్య, దొరపల్లి కొత్త రాయుడు, గోసానిపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

దొర్నిపాడు, ఏప్రిల్ 2: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ మండల నాయకుడు బూషిరెడ్డి భాస్కర్ రెడ్డి, భూమా రుద్రారెడ్డిలు అన్నారు. మంగళవారం మండలంలోని చాకరాజువేముల గ్రామంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోతుల తిమ్మరాజు, ఎండూరి మహేష్, భూమా ప్రతాప్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయించాలి

చాగలమర్రి, ఏప్రిల్ 2: దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు మస్తాన్‌వలి, కార్యదర్శి సుబ్బారావు కోరారు. మంగళవారం స్థానిక ఎస్టీయూ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఉపాధ్యాయులకు, బాలింతలు, గర్భిణీలు, పదవీ విరమణ సమీపంలో ఉన్న వారికి మినహాయింపు ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ సంఘ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి

చాగలమర్రి, ఏప్రిల్ 2: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు అన్నారు. మంగళవారం ముత్యాలపాడు బస్టాండులోని టీడీపీ కార్యాలయంలో బీసీ సెల్ నంద్యాల స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు, 4వ ఎంపీటీసీ పరిధిలోని జెట్టి నాగరాజు ఆధ్వర్యంలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఆమె సేవల గురించి కొనియాడారు. ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా అఖిలప్రియను గెలిపించాలని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బుగ్గనకు ప్రజల్లో తిరిగే ధైర్యముందా..?

- అవినీతికి పాల్పడ్డం వల్లనే భయపడుతున్నారు..
- కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి


నాయకులతో మాట్లాడుతున్న కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

డోన్, ఏప్రిల్ 2: డోన్ నియోజకవర్గంలో నిజంగా అభివృద్ధి చేసి ఉంటే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డికి ప్రజల్లో తిరిగే ధైర్యముందా అని కేంద్ర మాజీ మంత్రి, డోన్ టీడీపీ కూటమి అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ నాయకుడు ఓబులాపురం శేషిరెడ్డి నివాసంలో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ... ఖజానా ఖాళీ చేశారంటే సీఎం జగన్ ఎంత అవినీతికి పాల్పడ్డారో ప్రజలకు తెలిసిపోయిందన్నారు. పింఛన్ల సొమ్ము రూ.వేల కోట్లను తన అనుకూల కాంట్రాక్టర్లకు ధారాదత్తం చేసి సీఎం జగన్ వాటాలు దండుకున్నారని ఆరోపించారు. గ్రామ పంచాయతీల నిధులను వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించి పనులు చేసిన సర్పంచులకు బిల్లులు రాకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని ధ్వజమెత్తారు. సమావేశంలో కోట్ల నివేధిత, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ లక్ష్మిరెడ్డి, ఓబులాపురం శేషిరెడ్డి, శ్రీనిబాస భట్ తదితరులు పాల్గొన్నారు.

● అందరం కలిసి నడుద్దాం.. టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేద్దాం.. ఏ సమస్యలున్నా తాను చూసుకుంటాననీ టీడీపీ కూటమి డోన్ అసెంబ్లీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి హితబోధ చేశారు. మంగళవారం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో కోట్ల రాఘవేంద్రరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులు ధర్మవరం సుబ్బారెడ్డి, టీఈ కేశన్నగౌడు, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కోట్రికే ఫణిరాజ్, లక్ష్మిరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు సీఎం శ్రీనివాసులతో కోట్ల సమావేశమయ్యారు. మొదటిసారిగా ఇరువురు నేతలతో ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై కోట్ల చర్చించారు. సమావేశంలో టీడీపీ అధికార ప్రతినిధి విజయభట్టు, ధర్మవరం చిన్ననాగిరెడ్డి, కేఈ శ్యాం, విజయ్‌రెడ్డి, భరత్ రెడ్డి, మను పాల్గొన్నారు.

బేతంచెర్ల: వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని, రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని డోన్ టీడీపీ అభ్యర్థి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి అన్నారు. మంగళవారం కొలుములపల్లె, బలపాలపల్లె, పాపసాని కొట్టాల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లనాగయ్య వెంకటేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, రాఘవరెడ్డి, రామనాథం, పోలూరు శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్యాపిలి: టీడీపీ అధికారంలోకి వస్తేనే మహిళలకు మంచి రోజుల వస్తాయని మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని ఏనుగమర్రి, మెట్టుపల్లి గ్రామాల్లో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార సమితి కన్వీనర్ వై నాగేశ్వరావుయాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, బీజేపీ జిల్లా సహాయ కార్యదర్శి వడ్డే మహరాజ్ తదితరులు పాల్గొన్నారు.


ప్యాపిలి: ఏనుగమర్రిలో టీడీపీ మేనిఫెస్టో పత్రాలను అందజేస్తున్న కోట్ల సుజాతమ్మ

● **డోన్:** పట్టణంలోని 29, 30 వార్డులలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ కోట్రికే గాయత్రీదేవితో కలిసి కోట్ల నివేదిత మంగళవారం ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోట్రికే ఫణిరాజ్, భాస్కర్‌నాయుడు, కేఈ శ్యాం, భాష్యం శ్రీధర్‌గౌడు, ఎల్లగౌడు, పాల్‌రాజు, రంగయ్యగౌడు, గోవిందరెడ్డి, ఖాజా, చాటకొండ రజిని, ఎన్ఈ సరోజ, బీజేపీ నాయకులు రామయ్య పాల్గొన్నారు. పట్టణంలోని 29వ వార్డులో కోట్ల రాఘవేంద్రరెడ్డి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో విజయభట్టు, శ్రీనివాస్ భట్, ఎస్ఎండీ రఫీ, బైసాని రాజు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

చాగలమర్రి, ఏప్రిల్ 2: ప్రతి ఒక్కరూ హిందూ ధర్మాన్ని పాటిస్తూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆళ్లగడ్డ పీఠాధిపతి యోగేశ్వరానంద గిరి స్వామి అన్నారు. మంగళవారం చాగలమర్రి శివరామానంద ఆశ్రమంలో శంకరానందస్వామి 54వ ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. కళశ స్థాపన, గణపతి హోమం, రుద్రాభిషేకం పూజలు చేశారు. మహిళలు గీతాపారాయణం నిర్వహించారు. ఆయా ప్రాంతాలకు చెందిన స్వామిజీలచే ఆధ్యాత్మిక ఉపన్యాసం ఇచ్చారు.

ఎన్నికల నిబంధనలు పాటించక పోతే చర్యలు

ఆళ్లగడ్డ, ఏప్రిల్ 2: ఎన్నికల నిబంధనలను పాటించకపోతే చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ రమేష్‌బాబు తెలిపారు. ఆళ్లగడ్డ పట్టణంలోని సీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీల అభ్యర్థులపై వ్యక్తిగత పోస్టింగులు చేసినా, అనుమతి లేకుండా సభలు, సమావేశాలు పెట్టినా, ప్రచారం చేసిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ నగినా, వైసీపీ నాయకులు శ్రీనాధరెడ్డి, నాగేశ్వరరెడ్డి, మహేష్‌రెడ్డి, టీడీపీ నాయకుడు శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

రుద్రవరం, ఏప్రిల్ 2 : ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుకోవాలని వైద్యాధికారి జ్యోతి అన్నారు. మంగళవారం రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి ఆశా కార్యకర్త తమకు కేటాయించిన గ్రామాల్లో ఆరోగ్యంపట్ల అవగాహన కల్పించడం ముఖ్యమన్నారు.

నల్లమలలో మరో రెండు ఏపీసీ క్యాంపులు

రుద్రవరం, ఏప్రిల్ 2 : నల్లమల అటవిలో భాగంగా రుద్రవరం రేంజ్‌లో మరో రెండు ఏపీసీ క్యాంపులు (యాంటి పోషెస్ క్యాంప్) ఏర్పాటు చేస్తున్నట్లు మంగళవారం రేంజర్ శ్రీపతినాయుడు తెలిపారు. న్నూతల సెక్షన్ పరిధిలోని తెలుగుగంగ కాల్వ వద్ద ఒక ఏపీసీ క్యాంపు, చిలమానుపెంట సమీపంలో మరో ఏపీసీ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. అటవీ సంరక్షణతో పాటు వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా ఉన్నతాధికారులు ఆదేశాలు ఉన్నాయని ఆయన తెలిపారు.

250 మందికి వైద్య పరీక్షలు


రోగులకు కంటి పరీక్షలు వైద్యులు

చాగలమర్రి, ఏప్రిల్ 2: చాగలమర్రిలోని సంత మార్కెట్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వైద్యులు అంజలి ఆధ్వర్యంలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 253 మందికి వైద్య పరీక్షలు చేశారు. ఆళ్లగడ్డకు చెందిన వైద్యులు సురేష్, ధినేష్, సౌజన్యలు వివిధ వైద్య పరీక్షలు చేశారు. 106 మంది పురుషులు, 147 మంది మహిళలు, 18 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. 33 మందికి కంటి పరీక్షలు చేశారు. 46 మందికి రక్తపూత పరీక్షలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఈ వెంకటమ్మ, వైద్య ఉద్యోగులు రామలింగారెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, ఎంఎల్‌పీహెచ్‌వోలు పాల్గొన్నారు.

ఎండిన వకుళానది


చిలకలూరు సమీపంలో ఎండిపోయిన వకుళానది

రుద్రవరం, ఏప్రిల్ 2: మండలంలోని చిలకలూరు, ఎర్రగుడిదిన్నె, పేరూరు గ్రామాల సమీపంలో వకుళానది ఎండిపోయింది. మూగజీవాలకు సైతం నీరు కరువైందని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదని వాపోయారు. ఎండాకాలం చెలిమల నీరు కూడా తాగేందుకు స్వచ్ఛంగా ఉండేవన్నారు. చెలిమల్లో కూడా నీరు సరిగా ఊరడంలేదని ఆ గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. మూగజీవాలకు కూడా నీటి కోసం ఇబ్బందులు తప్పలేదు.

ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

బండిఆత్మకూరు, ఏప్రిల్ 2: వేసవిలో ప్రజలు ఆరోగ్యం పట్ల అప్రమ త్తంగా ఉండాలని డీఎండీహెచ్‌వో డాక్టర్ వెంకట రమణ గ్రామస్థులకు సూచించారు. మంగళవారం వెంగళరెడ్డిపేటలో నారాయణాపురం గిరిజన ఆసుపత్రి డాక్టర్ కిరణ్‌కుమార్ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 70 మందికి జ్వరం, డెంగీ, రక్తపరీక్షలు చేసి వైద్య చికిత్స అందించారు. ఇందులో నలుగురికి జ్వరం ఉన్నట్లు, మరి కొంత మందికి వడదెబ్బ సోకినటు గుర్తించి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు. గ్రామంలో పూర్తిగా స్వరాలు అదుపు అయ్యే వరకు క్యాంప్ నిర్వహించాలని డీఎంహెచ్‌వో సిబ్బందిని ఆదేశించారు. సర్పంచ్ నాగమణి, కార్యదర్శి రామగోపాల్‌రెడ్డి పారిశుధ్య పనులు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కామేశ్వర రావు, ప్రోగ్రాం ఆఫీసర్ కాంతారావునాయక్, దినేష్‌బాబు, మోహన్‌రెడ్డి, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

జగన్‌కు ఓట్లు అడిగే హక్కు లేదు

కోవెలకుంట్ల, ఏప్రిల్ 2: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని సీఎం జగన్‌కు ప్రజలను ఓట్లు అడిగే హక్కులేదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామక్రిష్ణారెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి మోసం చేశారన్నారు. ముఖ్యంగా ఏపీకీ ప్రత్యేకహోదా తీసుకు వస్తామని ఏపీ ప్రజలకు అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు,

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ప్రాధాన్యత ఇవ్వాలి

డోన్(రూరల్), ఏప్రిల్ 2: కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యత ఇచ్చి కాంగ్రెస్ పార్టీ టికెట్లను కేటాయించాలని నంద్యాల జిల్లా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్బుయాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం డోన్‌లో సుబ్బు యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళ ఆధ్వర్యంలో ప్రకటించిన కాంగ్రెస్ టికెట్ల జాబితాలో డోన్ నియోజకవర్గం లేకపోవడం బాధాకరమన్నారు. సమావేశంలో పార్టీ కార్యకర్తలు తెలుగు విజయకుమార్, నాగరాజు, సుధాకర్, నాగేంద్ర తదితరులు ఉన్నారు.

రేపటి నుంచి వంద పడకల ఆసుపత్రిలో వైద్యసేవలు

డోన్(రూరల్), ఏప్రిల్ 2: పట్టణంలోని గుత్తి రోడ్డులో నూతనంగా నిర్మించిన వంద పడకల ఆసుపత్రిలో గురువారం నుంచి సంపూర్ణ వైద్యసేవలు అందుతాయనీ ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణం పాతపేట మెయిన్‌బజారులో ఉన్న పాత ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఒక్క రోజు మాత్రమే వైద్యసేవలు నడుస్తాయన్నారు. గురువారం నుంచి పాతపేట ఏరియా ఆసుపత్రిలో వైద్యసేవలు నిలిపివేయబడుతాయన్నారు. నూతన వంద పడకల ఆసుపత్రిలో అందించే సంపూర్ణ వైద్యసేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

టీడీపీతోనే పేదల సంక్షేమం : టీడీపీ


ఎం. తాండలో ప్రచారం చేస్తున్న భూమా జగత్ విఖ్యాతరెడ్డి

చాగలమర్రి, ఏప్రిల్ 2: టీడీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని ఆళ్లగడ్డ టీడీపీ యువనాయుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండలంలోని చక్రవర్తులపల్లె, ఎం.తాండ గ్రామంలో బాబుష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ మ్యానిఫెస్టోతో ఇంటింటికి వెళ్లి సూపర్-6 థకాలను ప్రజలకు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ అరాచక పాలనకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి అఖిలప్రియను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టీడీపీ నాయకులు రమణారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, శ్రీనివాసరెడ్డి, రామ్మోహన్, హరిశ్చంద్రారెడ్డి, పుల్లయ్య, కృష్ణ, సురేష్‌కుమార్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రామస్వామినాయక్, లక్ష్మన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో అప్రమత్తంగా ఉండండి

రుద్రవరం, ఏప్రిల్ 2 : పింఛన్లు పంపిణీ చేసే సమయంలో సచివాలయ ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసరు మురళీమోహన్, మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారి రామచంద్ర అన్నారు. మంగళవారం మండల పరిషత్ సమావేశం భవనంలో సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వారు మాట్లాడుతూ పింఛన్లు పంపిణీ చేసే సమయంలో సచివాలయ ఉద్యోగుల పక్కన ఎవరూ ఉండకూడదన్నారు. సచివాలయాల వద్ద తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల కోడ్ నియమావళికి లోబడి పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాసశర్మ, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

ఇళ్ల వద్దనే పింఛన్‌లు పంపిణీ చేస్తాం

చాగలమర్రి, ఏప్రిల్ 2: మండలంలోని 17 సచివాలయాల పరిధిలోగల 19 గ్రామ పంచాయతీల్లో ఉండే పింఛన్‌దారులకు ఇంటి వద్దే పింఛన్‌లు పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఆయా గ్రామాల్లోని లబ్ధిదారులకు ఇంటి వద్దకే పింఛన్‌లు పంపిణీ చేస్తామని అన్నారు.

గ్రామ దేవతలకు పూజలు



రుద్రవరం, ఏప్రిల్ 2 : మండలంలోని యల్లావత్తుల, రుద్రవరం, చిన్నకంబలూరు, కొండమాయపల్లె గ్రామాల్లో మంగళవారం గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. పెద్దమ్మ, మారెమ్మ, సుంకులమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గ్రామ దేవతలను పూజిస్తే పాడిపంట చల్లగా ఉంటుందని మహిళా భక్తులు నమ్మకం వ్యక్తం చేశారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైసీపీ: టీడీపీ


శిరివెళ్లలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

శిరివెళ్ల, ఏప్రిల్ 2 : పింఛన్‌దారులకు వలంటీర్ల ద్వారా ఒకటో తేదీన పింఛను అందకుండా టీడీపీ నాయకులే చేశారంటూ వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని టీడీపీ మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గ్రామ సచివాలయాల సిబ్బందితో లబ్ధిదారులకు ఇళ్ల వద్దనే పింఛను పంపిణీ చేయాలని కోరుతూ ఎంపీడీవో ఫణి రాజకుమారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యామా గుర్రప్ప, పీపీ లింగమయ్య, బాలచంద్రుడు, యామా శ్రీకాంత్, మురళి, బీఎండీ రఫి, భూమా వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పెదరాయుడు, దువ్వూరి భాస్కర్ పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్లు పంపిణీ చేయాలని మండల టీడీపీ నాయకులు ఎంపీడీవో రఘురామ్‌ను కోరారు. మంగళవారం టీడీపీ మండల కన్వీనర్ కూడాల నారాయణరెడ్డి, మారంరెడ్డి వెంకటేశ్వరెడ్డిలు కలిసి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల వెంకటసుబ్బయ్య, జమాల్, జనసేనా నాయకులు దూదేకుల బాబు, అబ్దుల్లా పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల: ప్రభుత్వ అధికారులచే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయించాలని టీడీపీ మండల ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి మంగళవారం అన్నారు. మంగళవారం కొలిమిగుండ్ల ఎంపీడీవో సాయిక్రిష్ణకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు టైలర్ వెంకట్రాముడు, నాగార్జున రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రుద్రవరం: మండలంలో పింఛన్లను ఇళ్ల వద్దనే పంపిణీ చేయాలని మాడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అధికారి రామచంద్రకు మండల టీడీపీ కన్వీనరు ఎల్‌వీ రంగనాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు. వృద్ధులు, వికలాంగులు ఇతర పింఛను లబ్ధిదారులకు ఇంటి వద్దనే పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. వలంటీర్లకు బదులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు దస్తగిరి, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

చాగలమర్రి: గ్రామాల్లో పింఛన్‌దారులకు ఇంటి వద్దనే పింఛన్ అందజేయాలని టీడీపీ మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, బీసీసెల్ స్పోక్‌పర్సన్ సల్లానాగరాజు కోరారు. మంగళవారం చాగలమర్రి ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డికి టీడీపీ నాయకులు వినతి పత్రం అందజేశారు.

అవుకు: ప్రభుత్వ అధికారులచే ఇంటింటికి వెళ్ళి ఫించన్లు పంపిణీ చేయించాలని అవుకు టీడీపీ మండల నాయకులు ఉగ్రసేనారెడ్డి మంగళవారం కోరారు. మంగళవారం ఎంపీడీవో మల్‌రెడ్డిని కలసి ఆయన వినతి పత్రం అందించారు.

బేతంచెర్ల: పింఛన్‌దారులకు ఇంటి వద్దనే పింఛన్లను పంపిణీ చేయాలని మండల టీడీపీ కన్వీనర్ ఎల్ల నాగయ్య కోరారు. మంగళవారం టీడీపీ ఆధ్వర్యంలో బేతంచెర్ల ఎంపీడీవో రాంప్రసాద్‌కు వారు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ముస్లీం మైనార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ జాకీరుల్లాబేగ్, గౌరవ సలహాదారులు కాకర్ల తిరుమలేష్ చౌదరి, ఎస్టీ సెల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫయాజ్, జనసేన నాయకులు చల్ల మద్దిలేటి స్వామి, నాగరాజు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గూటం శివ, నాయని రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

ప్యాపిలి: సామాజిక పింఛన్లను వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ టీడీపీ నాయకులు మంగళవారం ఎంపీడీవో సాయిమనోహర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆ పార్టీ నాయకులు టి శ్రీనావాసులు, గండికోట రామసుబ్బయ్య మాట్లాడుతూ వలంటీర్ల ద్వారా పింఛన్లను పంపిణీ చేయకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చిందన్నారు. అయితే వైసీపీ నాయకులు టీడీపీనే పింఛన్ల పంపిణీని నిలిపి వేసిందని ప్రచారం చేయడం బాధకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు రామ్మోహన్‌యాదవ్, కేసీ మద్దిలేటి, మధుకుమార్, కలచట్ల ప్రసాద్, గండికోట పెద్దరామాంజినేయులు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: పింఛన్ల పంపిణీలో రాజకీయాలు తగదని టీడీపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు టంగుటూరు శ్రీనయ్య, న్యాయవాదులు నాగేంద్రారెడ్డి, అల్లిహుస్సేన్ అన్నారు. మంగళవారం శ్రీనయ్య కార్యాలయంలో వారు మాట్లాడుతూ వలంటీర్లను పింఛన్లు పంపిణీ చేయకూడదని ఎన్నికల కమీషన్ ఆదేశించిందన్నారు. కాని వైసీపీ ప్రభుత్వం మాత్రం వైసీపీ నాయకులకు బిల్లులు మంజూరు చేసి ఖజానాకు ఖాళీ చేసి టీడీపీనే పింఛన్లు పంపిణీని అడ్డుకుంటుందని తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. ప్రతి గ్రామంలో పంచాయితీ కార్యదర్శులు ఇతర సిబ్బంది సుమారు 11 మంది వరకు ఉన్నారని వారి ద్వారా ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. వలంటీర్లను చంద్రబాబునాయుడు తీసివేయడం లేదన్నారు. వారి సేవలను టీడీపీ వినియోగించుకుంటుందన్నారు. చంద్రబాబునాయుడు వలంటీర్లకు జీతాలు పెంచనున్నట్లు తెలిపారు. అధికారులు ఖచ్చితంగా సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు నాగేంద్రారెడ్డి, గాలేసాహెబ్‌గారి అల్లిహుసేన్, బాలరాజు, ఖాదర్, మీరాపురం ఆర్సీనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


చాగలమర్రిలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు


ప్యాపిలిలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న టీడీపీ నాయకలు


ఉయ్యాలవాడలో...


కొలిమిగుండ్లలో...


బేతంచెర్లలో...


అవుకులో...